ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G) , రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్ : 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ ఆదివారం 07-9-2025 సంపుటి : 1 సంచిక :86 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## వారు జట్టు కడుతున్నారు.. సిద్ధంగా ఉండండి

చైనా అధినేత జిన్‌పింగ్ , రష్యా అధ్యక్షుడు పుతిన్ , ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ ఒకే వేదికపై కనిపించడం అమెరికా అగ్రనేత ట్రంప్‌ను కలవరపాటుకు గురిచేసింది.



చైనా అధినేత జిన్‌పింగ్ , రష్యా అధ్యక్షుడు పుతిన్ , ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ ఒకే వేదికపై కనిపించడం అమెరికా అగ్రనేత ట్రంప్‌ను కలవరపాటుకు గురిచేసింది. మిగతా 2లో

## భారత్, చైనాలనే బెదిరిస్తారా?

శక్తిమంతమైన ఆర్థిక వ్యవస్థలతో వ్యవహరించే తీరు అది కాదు అమెరికాపై పుతిన్ ధ్వజం



బీజింగ్: భారత్, చైనాలపై ఒత్తిడి తెచ్చేలా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రయత్నిస్తున్నారని రష్యా అధ్యక్షుడు పుతిన్ విమర్శించారు. శక్తిమంతమైన ఆర్థిక వ్యవస్థలను మిగతా 2లో

## 500 అడుగుల లోయలో పడిన బస్సు.. 15మంది దుర్మరణం

శ్రీలంకలో ఘోరరోడ్డు ప్రమాదం జరిగింది. 500 అడుగుల లోయలో పడి 15మంది ప్రయాణికులు దుర్మరణ పాలయ్యారు.



కొలంబో: శ్రీలంకలో ఘోరరోడ్డు ప్రమాదం జరిగింది. 500 అడుగుల లోయలో పడి 15మంది ప్రయాణికులు దుర్మరణ పాలయ్యారు. 15మంది తీవ్రంగా గాయపడినట్లు మిగతా 2లో

## 'రైతుల ఇబ్బందులు.. సీఎం మాట్లాడే బాష ఇదేనా?'



- ఏపీలో రైతులకు యూరియా ఇవ్వడం సహా వారి కష్టాలు తీర్చడంతో కూటమి సర్కార్ విఫలమైందన్నారు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్.
- ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రైతుల ఇబ్బందులపై ఈనెల తొమ్మిదో తేదీన వైఎస్సార్‌సీపీ పోరుబాట కార్యక్రమం చేపడుతున్నట్టు తెలిపారు.
- అన్ని ఆర్డీవో కార్యాలయాలకు పార్టీ నేతలు వెళ్లి వినతి పత్రం సమర్పించనున్నట్టు చెప్పారు. మిగతా 2లో

### చంద్రబాబు గారూ అనుకున్నంత పని చేశారు

# మీ పాపాల్ని ఎలా క్షమించాలి

**మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై వైఎస్ జగన్ ఆగ్రహం**

**చంద్రబాబు సర్కార్ నిర్ణయాన్ని తప్పు పట్టిన వైఎస్ జగన్**

**అవినీతిలో మీ బరితెగింపునకు నిదర్శనం.**

**రాష్ట్రానికి శాశ్వతంగా చేస్తున్న అన్యాయం."**

తాము అధికారంలోకి రాగానే మెడికల్ కాలేజీలను మళ్ళీ ప్రభుత్వపరం చేస్తాం

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు.

చంద్రబాబు సర్కార్ నిర్ణయాన్ని ఆయన తప్పుపట్టారు.

తాము అధికారంలోకి రాగానే మెడికల్ కాలేజీలను మళ్ళీ ప్రభుత్వ పరం చేస్తామని వైఎస్ జగన్ స్పష్టం చేశారు

"చంద్రబాబు అనుకున్నంత పనీచేశారు.


సంపద సృష్టిస్తానని ఎన్నికలకు ముందు కల్లబొల్లి కబుర్లు చెప్పి, తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల ఆస్తులను పప్పుబెల్లాల మాదిరిగా మీవాళ్లకు కమీషన్ల కొరకు దోచిపెడుతున్నారు.

మేం పెట్టిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను నిన్న కేబినెట్‌లో స్కాంల కోసం ప్రైవేటు పరం చేయడం అవినీతిలో మీ బరితెగింపునకు నిదర్శనం.

"ప్రజల ఆస్తులను దోచుకున్న వ్యక్తిగా ఇదివరకే మీకు పేరు ఉంది.

దీనితో చరిత్రహీనుడిగా మీరు నిలిచిపోతారు చంద్రబాబు.

ప్రజలకోసం కాకుండా దోపిడీకోసం నిర్ణయాలు తీసుకోవడానికే మీరు మంత్రివర్గ సమావేశాలు పెట్టుకుంటున్నట్టుగా మీ తీరు ఉంది.




మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు సర్కార్ నిర్ణయాన్ని ఆయన తప్పుపట్టారు. తాము అధికారంలోకి రాగానే మెడికల్ కాలేజీలను మళ్ళీ ప్రభుత్వ పరం చేస్తామని వైఎస్ జగన్ స్పష్టం చేశారు. "చంద్రబాబు అనుకున్నంత పనీచేశారు. సంపద సృష్టిస్తానని ఎన్నికలకు ముందు కల్లబొల్లి కబుర్లు చెప్పి, తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల ఆస్తులను పప్పుబెల్లాల మాదిరిగా మీవాళ్లకు కమీషన్ల కొరకు మిగతా 2లో

## జగన్‌తో పాటు జైలుకెళ్లేందుకు సజ్జల సిద్ధంగా ఉండాలి



- అందుకు సజ్జల కూడా బాధ్యత వహించాలి: గోరంట్ల బుచ్చయ్య చౌదరి
- సజ్జల రామకృష్ణారెడ్డిపై టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల తీవ్ర విమర్శలు
- ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత సజ్జలకు లేదన్న గోరంట్ల
- జగన్‌తో పాటు జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని హెచ్చరిక

మంగళగిరి: ప్రభుత్వాన్ని విమర్శించేందుకు సజ్జల రామకృష్ణారెడ్డికి ఏం అధికారం ఉందని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. ధైర్యం ఉంటే వైకాపా ఎమ్మెల్యేలతో మాట్లాడించాలన్నారు.మాజీ సీఎం జగన్‌తోపాటు జైలుకు వెళ్లేందుకు సజ్జల కూడా సిద్ధంగా ఉండాలన్నారు. మంగళగిరిలోని మిగతా 2లో

# ఆధారాలు చూపండి, లేదంటే చర్యలు తప్పవు

**ప్రభుత్వంపై వైసీపీ విష ప్రచారం చేస్తోంది**

ఆధారాలుంటే బయటపెట్టాలని వైకాపాకు సవాల్

లేదంటే క్రిమినల్, సివిల్ చర్యలు తప్పవని తీవ్ర హెచ్చరిక

ప్రభుత్వంపై సోషల్ మీడియా వేదికగా వైసీపీ విష ప్రచారం చేస్తోందని, ఇలాగే కొనసాగితే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రంగా హెచ్చరించారు.



ప్రభుత్వంపై సోషల్ మీడియా వేదికగా వైసీపీ విష ప్రచారం చేస్తోందని, ఇలాగే కొనసాగితే మిగతా 2లో

## 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు తెలంగాణ అడుగులు



ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఐఎస్ బీలో శిక్షణ: భట్టి విక్రమార్క

మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు తెలంగాణ రాష్ట్రం వేగంగా అడుగులు వేస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ లో మోతిలాల్ ఓస్వాల్ ఎగ్జిక్యూటివ్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు మిగతా 2లో

## గుంటూరు తురకపాలెంలో అంతుచిక్కని వ్యాధితో 35మంది మృతి

**ప్రభుత్వ వైఫల్యం వల్లే మరణాలు**

కూటమి ప్రభుత్వ వైఫల్యానికి తురకపాలెం మరణ మృదంగమే నిదర్శనం: షర్మిల

గుంటూరు జిల్లా తురకపాలెంలో 8 నెలల వ్యవధిలో 32 మంది మృతి


అనుమానాస్పద మరణాలతో గ్రామస్థుల్లో తీవ్ర భయాందోళనలు

కలుషితమైన క్వారీ కుంట నీరే కారణమని ప్రాథమిక అనుమానం



గుంటూరు నగరానికి కూతవేటు దూరంలో ఉన్న తురకపాలెంలో అంతుచిక్కని వ్యాధితో గత ఐదు నెలల కాలంలో 35 మంది దాకా మృతి చెందారని కూటమి ప్రభుత్వాన్ని టార్గెట్ చేశారు ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల. కూటమి ప్రభుత్వ వైఫల్యానికి తురకపాలెం మరణ మృదంగమే నిదర్శనం అని మిగతా 2లో

## అందుకే బీఆర్ఎస్‌కు రాజీనామా చేశా



- స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు.
- తాను బీఆర్ఎస్ నుంచి బయటికి రావడానికి కల్వకుంట్ల కవితనే కారణమంటూ ఆయన ఆరోపించారు.
- ఒక ముఖ్యమంత్రి కూతురు లిక్కర్ స్కాం చేయడం, జైలుకు వెళ్లడం బాధ కలిగించిందన్నారు. మిగతా 2లో

### కేసీఆరే సుప్రీం..

# తుది నిర్ణయం పార్టీదే

**మేడిగడ్డ మూడు పిల్లర్లకే కాంగ్రెస్ రాద్ధాంతం చేస్తోంది**

**ఏడాదిన్నరగా ప్రభుత్వం ఏం చేస్తోందని నిలదీత**

**హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ కుప్పకూలిందని ఆరోపణ**

కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణల నేపథ్యంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుపై కీలక వ్యాఖ్యలు చేశారు.

బీఆర్ఎస్‌లో మాజీ సీఎం కేసీఆరే సుప్రీం అని స్పష్టం చేశారు.

ఎవరి విషయంలోనైనా తుది నిర్ణయం పార్టీదే అంటూ క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు.

మాజీ మంత్రి హరీష్ రావు ప్రస్తుతం లండన్‌లో ఉన్నారు.

తన కూతురి అడ్మిషన్ కోసం ఆయన లండన్ వెళ్లారు.


ఈ సందర్భంగా లండన్‌లో బీఆర్ఎస్ నేతల మీట్ ది గ్రీట్ కార్యక్రమంలో హరీష్ రావు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్‌లో మాజీ సీఎం కేసీఆరే సుప్రీం లీడర్. కలిసి పనిచేయడం, ప్రజలకు సేవ చేయడమే కేసీఆర్ మాకు నేర్పించారు.

ఎవరి విషయంలోనైనా నిర్ణయం పార్టీదేనని తెలిపారు.

ఇదే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వంపైనా హరీశ్ రావు విమర్శలు చేశారు.

ఈ క్రమంలోనే అక్కడ మీడియా ఆయనను కవిత ఇష్యూపై ప్రశ్నించింది. కానీ, ఆయన సమాధానం చెప్పలేదు. ఇండియా వెళ్లిన తరువాతనే మాట్లాడతానని చెప్పినట్టు తెలిసింది.




హైదరాబాద్: కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణల నేపథ్యంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుపై మిగతా 2లో

## చేగుంట ప్రజల దశాబ్దాల కల నెరవేరింది



- ఏళ్లుగా చేగుంట ప్రాంత ప్రజలు ఎదురు చూస్తున్న బ్రిడ్జి కల నెరవేరిందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు.
- చేగుంట రైల్వే క్రాసింగ్ వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ చేశారు.

ఏళ్లుగా చేగుంట ప్రాంత ప్రజలు ఎదురు చూస్తున్న బ్రిడ్జి కల నెరవేరిందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. మిగతా 2లో

## వారు జట్టు కడుతున్నారు.. సిద్ధంగా ఉండండి

అవసరమైతే చైనా, రష్యాలను అడ్డుకొనేందుకు సిద్ధంగా ఉండాలని పెంటగాన్‌ను ఆయన ఆదేశించారు. అమెరికా సేనల్లో భారీస్థాయిలో మార్పులు చేయాలని సూచించారు.అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ ఓ ఛానల్‌తో మాట్లాడుతూ తనకు ట్రంప్ నుంచి ఈమేరకు ఆదేశాలు వచ్చినట్లు అంగీకరించారు. మిలిటరీలో భారీ పునర్ వ్యవస్థీకరణను చేపట్టనున్నట్లు వెల్లడించారు. అదేమీ యుద్ధం కోరుకుంటూ చేసేది కాదని వివరణ ఇచ్చారు. చైనా, రష్యా మరేదైనా దేశం విషయంలో తమ పాలసీ స్పష్టంగా ఉంటుందని పేర్కొన్నారు.నిన్న బీజింగ్‌లో విక్టరీ డే పరేడ్ సందర్భంగా చైనా ఆయుధ ప్రదర్శన అనంతరం ట్రంప్ తీవ్ర ఆరోపణలు చేశారు. చైనా, ఉత్తర కొరియా, రష్యా దేశాలు అమెరికా కు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నాయన్నారు. కానీ, అవి ఎటువంటివో మాత్రం ఆయన వెల్లడించలేదు. చైనాను విదేశీ పాలకుల నుంచి విడిపించడంలో అమెరికా కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. ఆ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమెరికన్ సైనికులను జిన్‌పింగ్ గుర్తిస్తారా, లేదా అనేది పెద్ద ప్రశ్న అని ట్రంప్ పేర్కొన్నారు.

## భారత్, చైనాలనే బెదిరిస్తారా?

నడిపే దేశాల నేతలపై వలసవాద కాలంనాటి వ్యూహాలను ప్రయోగించాలని చూడటం తగదని మందలించారు. 'భాగస్వాము'లతో వ్యవహరించాల్సిన తీరు అది కాదని స్పష్టంచేశారు. చైనా ఆయుధ ప్రదర్శనను వీక్షించడానికి బీజింగ్‌కు వచ్చిన ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "భారత్, చైనాలు రెండూ జనాభాపరంగా పెద్ద దేశాలు. వాటికి రాజకీయ వ్యవస్థలు, సొంత చట్టాలు ఉన్నాయి. శిక్షిస్తామంటూ అలాంటి పెద్ద దేశాలకు చెప్పేముందు వాటికి ఎవరు నాయకత్వం వహిస్తున్నారనేది ఆలోచించాలి. తమ చరిత్రలో క్లిష్ట సమయాలను దాటిన అలాంటి దేశాలు ఎలా స్పందిస్తాయనేది గమనంలో తీసుకోవాలి. సార్వభౌమత్వంపై దాడికి దిగిన వలసవాదులతో దీర్ఘకాలం పోరాడిన చరిత్ర ఈ దేశాలకు ఉంది. వీటిలో ఏ దేశ నేత అయినా బలహీనంగా ఉంటే వారి రాజకీయ ప్రస్థానం ముగిసిపోతుంది. ఆ అంశం వారి వ్యవహారశైలిపై ప్రభావం చూపిస్తుంది. ఈ దేశాలు, వాటి నేతలపై ట్రంప్‌నకు ఉన్న అవగాహన సందేహమే" అని పుతిన్ అన్నారు.

### 500 అడుగుల లోయలో పడిన బస్సు.. 15మంది దుర్మరణం

స్థానిక పోలీసులు వెల్లడించారు. పోలీసుల వివరాల మేరకు రాత్రి (సెప్టెంబర్4)తంగల్లే మున్సిపల్ కౌన్సిల్ ఉద్యోగులు విహారయాత్రకు బయల్దేరారు. అయితే ఈ విహార యాత్ర కాస్త విషాద యాత్రగా మారింది. ఎల్లా-వెల్లావాయ ప్రధాన రహదారిలోని 24వ కి.మీ పోస్ట్ సమీపంలోని లోయలో బస్సు పడింది. ఈ దుర్ఘటనలో 15మంది ఉద్యోగులు మరణించారు.దుర్ఘటనపై సమాచారం అందుకున్న స్థానికులు,పోలీసులు బాధితుల్ని రక్షించేందుకు ప్రయత్నాలు చేశారు. బాధితుల్ని బదుల్లా టీచింగ్ హాస్పిటల్‌లో చేర్చారు. 500 అడుగుల లోయ కారణంగా వెలుతురు లేకపోవడంతో సహాయక చర్యలకు తీవ్రం ఆటంకం కలిగింది.

## తెలుగుదేశం పార్టీ కార్యాలయం

## వేలేరుపాడు మండలం..



ఈ ం లో జు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిన్న రేపాక గొమ్ము గ్రామంలో తెల్లం బాయమ్మ ఇల్లు దగ్ధం కావడంతో మండల తెలుగుదేశం నాయకులు తెల్లం బాయమ్మను పరామర్శించి ఆమెకు నిత్యావసర వస్తువులు బియ్యం కూరగాయలు కందిపప్పు తో పాటు నగదు కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అమరవరపు అశోక్ ఉపాధ్యక్షులు కురుమేళ్ళ సుధాకర్ కట్టం రాంబాబు పసుపులేటి లక్ష్మయ్య, కోటిపల్లి ముత్యాలరావు, కరటూరి రాధాకృష్ణ, జర్తి పుల్లరావు, గోపు పెంటరావు,దాసరి వెంకట కృష్ణ కొవ్వూరి లక్ష్మణ్ రావు, భేతి రాజు, కాంపెల వెంకటకృష్ణ, ఎస్కే పాష, అమరవరపు వెంకన్న,పుట్టి సీతారాములు, కాంపెల నరసింహావు, కుడియం రాజు, ప్రేమ్ కుమార్, తెల్లం సన్యాసిరావు, మడకం చిన్నబి, తెల్లమ్మ మహేష్,సోముల పుల్లారావు, బైరు సత్యనారాయణ గార్లు తదితరులు పాల్గొన్నారు.

## వేలేరుపాడు మండలం లోని యడవల్లి ఎద్దు వాగు బ్రిడ్జి ఆగష్టు 16వ తేదీన మునిగింది, ఈరోజుతో 22 రోజులు ఇంకా తేలలేదు.

**– నిత్యవసర సరుకులు తెచ్చుకోవాడానికి బయటకు వెళ్లలేని పరిస్థితి.**

వరదల్లో మేము ఇబ్బంది పడకుండా బియ్యం, కంది పప్పు, మంచి నూనె ఇస్తారనుకుంటే అవి ఇవ్వకపోగా నెల నెలా రేషన్ దుకాణం నుంచి ఇచ్చే రేషన్ కూడా ఇంతవరకూ ఇవ్వలేదు (కట్కూరు రేషన్ డిపోకి సంబందించిన ఊర్లలో – స్మార్ట్ రేషన్ కార్డ్స్ పంపిణీలో సాంకేతిక సమస్యలంట)



ఈ వరదల్లో రెండు సార్లు కూరగాయలు ఇచ్చారు కానీ నెలరోజులూ వాటితోనే సరిపెట్టుకోవాలంటే కష్టం.

కాబట్టి తక్షణమే మాకు ఉచితంగా బియ్యం, మంచినూనె, కందిపప్పు వంటి నిత్యావసరాలు అందించాలని మనవి

## పోలవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం



విషయం :పోలవరం ఎమ్మెల్యే శ్రీ చిర్రి బాలరాజు గారిని శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఎస్టీ కమిషన్ సభ్యురాలు తాటి లక్ష్మి గారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, గిరిజన సమాజ అభ్యున్నతి కోసం కమిషన్ చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. పోలవరం నియోజకవర్గంలోని గిరిజన గ్రామాల అభివృద్ధి, విద్య, వైద్య సదుపాయాలు, ఉపాధి అవకాశాల విస్తరణ వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు.

ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, తాను కూడా ప్రజా ప్రతినిధిగా గిరిజనుల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తాటి లక్ష్మి గారు ఎమ్మెల్యే గారి సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.

## చంద్రబాబు గారూ అనుకున్నంత పని చేశారు మీ పాపాల్ని ఎలా క్షమించాలి

దోచిపెడుతున్నారు. మేం పెట్టిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను నిన్న కేబినెట్‌లో స్కాంల కోసం ప్రైవేటు పరం చేయడం అవినీతిలో మీ బరితెగింపునకు నిదర్శనం. రాష్ట్రానికి శాశ్వతంగా చేస్తున్న అన్యాయం." అంటూ వైఎస్ జగన్ దుయ్యబట్టారు."ప్రజల ఆస్తులను దోచుకున్న వ్యక్తిగా ఇదివరకే మీకు పేరు ఉంది. దీనితో చరిత్రహీనుడిగా మీరు నిలిచిపోతారు చంద్రబాబు. ప్రజలకోసం కాకుండా దోపిడీకోసం నిర్ణయాలు తీసుకోవడానికే మీరు మంత్రివర్గ సమావేశాలు పెట్టుకుంటున్నట్టుగా మీ తీరు ఉంది. 1923 నుంచి 2019 వరకూ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీల సంఖ్య 11. పద్మావతి అటానమస్ కాలేజీతో కలుపుకుంటే మొత్తం 12. 2019కి ముందు 3 దఫాలుగా ఉన్న సీఎంగా ఉన్న మీరు, ప్రభుత్వ రంగంలో ఒక్క మెడికల్ కాలేజీ అయినా పెట్టారా?" అంటూ వైఎస్ జగన్ నిలదీశారు."కనీసం ఆ ఆలోచన చేశారా? మీరెలాగూ చేయలేదు. కనీసం మా 5 ఏళ్ల అతికొద్ది కాలంలో మేము పెట్టిన 17 కాలేజీల్లో 5 చోట్ల కాలేజీలు పూర్తై, క్లాసులు కూడా ప్రారంభం అయ్యాయి. ఎన్నికలు ముగిశాక మరోచోట అడ్మిషన్లు కూడా జరిగాయి. మిగిలిన పనులు మీరు బాధ్యతగా ముందుకు తీసుకెళ్లి ఉంటే, గత ఏడాది మరో 5, ఈ ఏడాది మరో 7 కాలేజీల్లో కూడా క్లాసులు స్టార్ట్ అయ్యేవి కదా?. మరి వాటిని ముందుకు తీసుకెళ్లకుండా ఈ రాష్ట్రానికి ఎందుకు ద్రోహం చేస్తున్నారు?. ప్రస్తుతం ఈ కాలేజీలు అక్కడ రావడంతో అమాంతంగా విలువ పెరిగిన ఆ కాలేజీల భవనాలు, భూములు కొట్టేయడానికి మీరు వేసిన ప్లానే కదా ఇది?. అవినీతికోసం ఇంతగా తెగిస్తారా?" అంటూ వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు."మా ప్రభుత్వం వచ్చేనాటికి రాష్ట్రంలో ఉన్న ఎంబీబీఎస్ సీట్లు 2,360. ఈ కొత్త మెడికల్ కాలేజీల ద్వారా సీట్లు మరో 2,550 పెరిగి, 4,910కి చేరుకుంటాయి. మేం పూర్తిచేసి, క్లాసులు ప్రారంభించడంతో కొత్తగా సుమారు 800 సీట్లు భర్తీ కూడా అయ్యాయి. వైద్య విద్యలో ఇదొక అద్భుతమైన కార్యక్రమం అయినప్పుడు దీన్ని దెబ్బతీయడం ఎంతవరకు సమంజసం?. రాష్ట్రంలో అభివృద్ధికి, అత్యాధునిక వైద్యానికి చిరునామాగా నిలిచిన కాలేజీల్లో సగం సీట్లు ఉచితంగానూ, మరో సగం సీట్లు ప్రైవేటు వాళ్లతో పోలిస్తే తక్కువ ఫీజుతోనూ విద్యార్థులకు అందుబాటులోకి వస్తాయి కదా?. కళ్లముందే ఫలితాలు కనిపిస్తున్నా, ఈ కాలేజీలను ఎందుకు నాశనం చేస్తున్నారు?" అని వైఎస్ జగన్ ప్రశ్నించారు."ఇక్కడ సరిపడా మెడికల్ సీట్ల లేకపోవడంతో తమ పిల్లలను డాక్టర్లుగా చూడాలనుకుంటున్న తల్లిదండ్రులు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి, ఇక్కడ ప్రయివేటు మెడికల్ సీట్లు కొనే స్తోమత లేక, ఉన్న కొద్దిపాటి ఆస్తులు అమ్మి ఇతర రాష్ట్రాలకు, జార్జియా, ఉక్రెయిన్, రష్యా, పిలిప్పైన్స్ లాంటి ఇతర దేశాలకూ పంపిస్తున్న మాట వాస్తవం కాదా?. ఇలాంటి పరిస్థితుల్లో కూడా పులివెందుల కాలేజీకి %చీవీజ% మెడికల్ సీట్లు ఇస్తే, వద్దంటూ మీరు లేఖ రాసినప్పుడే మీ కుట్ర ఏంటో బయటపడింది చంద్రబాబూ?. పేదలకు ఆ జిల్లాలోనే ఉచితంగా సూపర్ స్పెషాల్టీ సేవలు అందాలన్న గొప్ప ఉద్దేశాన్ని నిలువునా దెబ్బకొడుతున్నారు కదా చంద్రబాబూప్రతి జిల్లాలోనూ వైద్య ఆరోగ్య రంగంలో, ప్రైవేటు ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వరంగం కూడా ఉండాలని, అప్పుడే, అక్కడే ఈ కొత్త కాలేజీల వల్ల అందుబాటులోకి వచ్చే ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, పీజీ స్టూడెంట్లు, వివిధ రంగాల్లో ఫ్యాకల్టీలు, సూపర్ స్పెషాల్టీ సేవల కారణంగా మంచి మెడికల్ విద్యతోపాటు, ప్రజలకు కూడా వైద్యం ఉచితంగా అందుబాటులో ఉంటుందని, అంతేకాకుండా ప్రభుత్వ రంగం, ప్రైవేటు ఆస్పత్రులు, ఈ రెండూ సమతుల్యతతో, స్వయం సమృద్ధితో పనిచేస్తాయన్న కనీస జ్ఞానం లేకుండా, లంచాలకోసం, కమీషన్ల కోసం కక్కుర్తితో ప్రజల ఆస్తులను ఇలా మీ వాళ్లకు పందేరం చేస్తారా?ఈ రాష్ట్రం మీ జాగీరు అనుకుంటున్నారా? ఎప్పటికీ మీరే కుర్చీలో ఉంటారని కలలు కంటున్నారా?. రాష్ట్ర ప్రజలకు సంజీవని లాంటి ఆరోగ్యశ్రీని కూడా మీరు బతకనివ్వలేదు కదా చంద్రబాబూ?. ఈ 15 నెలల కాలంలో నెట్‌వర్క్ ఆస్పత్రులకు ఇవ్వాల్సిన, దాదాపు రూ. 300 కోట్లు, అంటే 15 నెలల్లో రూ.4,500 కోట్లకు గాను, కేవలం రూ.600 కోట్లు మాత్రమే ఇచ్చి, దాదాపు రూ.4,000 కోట్లు ఎగ్గొట్టి, పేదవాడి ఆరోగ్య భద్రతను భ్రష్టు పట్టించారు.

## కేసీఆరే సుప్రీం.. తుది నిర్ణయం పార్టీదే

కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌లో మాజీ సీఎం కేసీఆరే సుప్రీం అని స్పష్టం చేశారు. ఎవరి విషయంలోనైనా తుది నిర్ణయం పార్టీదే అంటూ క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు.మాజీ మంత్రి హరీష్ రావు ప్రస్తుతం లండన్‌లో ఉన్నారు. తన కూతురి అడ్మిషన్ కోసం ఆయన లండన్ వెళ్లారు. ఈ సందర్భంగా లండన్‌లో బీఆర్ఎస్ నేతల మీట్ ది గ్రీట్ కార్యక్రమంలో హరీష్ రావు పాల్గొన్నారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ..'బీఆర్ఎస్‌లో మాజీ సీఎం కేసీఆరే సుప్రీం లీడర్. కలిసి పనిచేయడం, ప్రజలకు సేవ చేయడమే కేసీఆర్ మాకు నేర్పించారు. ఎవరి విషయంలోనైనా నిర్ణయం పార్టీదేనని తెలిపారు. ఇదే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వంపైనా హరీశ్ రావు విమర్శలు చేశారు.మరోవైపు.. ఈ క్రమంలోనే అక్కడ మీడియా ఆయనను కవిత ఇష్యూపై ప్రశ్నించింది. కానీ, ఆయన సమాధానం చెప్పలేదు. ఇండియా వెళ్లిన తరువాతనే మాట్లాడతానని చెప్పినట్టు తెలిసింది. రేపు ఆయన ఇండియాకు రాబోతున్నట్టు సమాచారం. అనంతరం మీడియా సమావేశం నిర్వహిస్తే ఏం మాట్లాడుతారు అన్నది సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.తెలంగాణ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై లండన్ వేదికగా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మేడిగడ్డ బ్యారేజీలోని కేవలం మూడు పిల్లర్లు కుంగిపోతే, దానిని పట్టుకుని రేవంత్ రెడ్డి సర్కార్ అనవసర రాద్ధాంతం చేస్తోందని ఆయన ఆరోపించారు.లండన్‌లో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీశ్ రావు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడుస్తున్నా ప్రజలకు చేసిందేమీ లేదని దుయ్యబట్టారు. ఏడాదిన్నర కాలంగా ప్రభుత్వం ఏం చేస్తోంది? అని ఆయన సూటిగా ప్రశ్నించారు.వానాకాలంలో విద్యుత్ డిమాండ్ తక్కువగా ఉంటుందని, ఆ సమయంలో 'బాహుబలి' మోటార్లతో సులభంగా నీటిని ఎత్తిపోసుకోవచ్చని హరీశ్ చెప్పారు. కాంగ్రెస్ పాలన కారణంగా హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగం కుప్పకూలిపోయిందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎన్నారైలు ముందుకు రావడం లేదని అన్నారు.ఈ సందర్భంగా పార్టీ గురించి మాట్లాడుతూ, బీఆర్ఎస్‌కు అధినేత కేసీఆరే సర్వస్వం అని హరీశ్ స్పష్టం చేశారు. ఏ విషయంలోనైనా పార్టీదే తుది నిర్ణయమని తేల్చిచెప్పారు. ప్రజలకు సేవ చేయడం ఎలాగో తనకు కేసీఆర్ నేర్పించారని ఆయన పేర్కొన్నారుబీఆర్ఎస్ లో అసలు ఏం జరుగుతోంది. కవిత ను పార్టీ నుంచి సస్పెండ్ చేసిన తరువాత పార్టీలో కొత్త చర్చ మొదలైంది. తన తండ్రికి లేఖతో మొదలైన కవిత వ్యాఖ్యలు..కాళేశ్వరం అవినీతి పై హరీష్ లక్ష్యంగా చేసిన వ్యాఖ్యలు పార్టీలు దుమారానికి కారణమయ్యాయి. దీంతో, పార్టీ నేతలతో చర్చించిన తరువాత కేసీఆర్ తన కుమార్తెను పార్టీ నుంచి సస్పెండ్ చేసారు. కాగా.. కవిత పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసారు. హరీష్ పైన తీవ్ర విమర్శలు చేసారు. లండన్ పర్యటన లో ఉన్న హరీష్ తాజా వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి.మాజీ మంత్రి హరీష్ లక్ష్యంగా కవిత చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా సంచలనంగా మారాయి. ఈ వ్యాఖ్యలను బీఆర్ఎస్ నేతలు ఖండించారు. హరీష్ కు మద్దతుగా నిలిచారు. కేసీఆర్ ఈ వ్యాఖ్యల తరువాత కవితను సస్పెండ్ చేయటం తో పరోక్షంగా హరీష్ వైపే నిలబడినట్లు స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. ఇక.. ఇదే సమయంలో లండన్ పర్యటనలో బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ నేతల మీట్ ది గ్రీట్ కార్యక్రమంలో హరీష్ కీలక వ్యాఖ్యలు చేసారు. బీఆర్ఎస్‌లో కేసీఆరే సుప్రీం అని, ఎవరి విషయంలోనైనా తుది నిర్ణయం పార్టీదేనని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు స్పష్టం చేశారు. కలిసి పనిచేయడం, ప్రజలకు సేవ చేయడమే కేసీఆర్ తమకు నేర్పించారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడిగడ్డ 3 పిల్లర్లు కుంగితే రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. ఏడాదిన్నర నుంచి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏం చేస్తున్నదని ప్రశ్నించారు.వానాకాలంలో విద్యుత్ డిమాండ్ ఉండదని చెప్పుకొచ్చారు. ఆ సమయంలో బాహుబలి మోటార్లతో నీటిని ఎత్తిపోసుకోవచ్చని తెలిపారు. హైడ్రాతో హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ కుప్పకూలిందని విమర్శించారు. ఎన్నారైలు తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు ఎందుకు పెట్టడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హరీష్‌రావు ప్రశ్నించారు. కాగా.. కవిత వ్యాఖ్యల తరువాత హరీష్ తో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడినట్లు తెలుస్తోంది. కవిత పైన హరీష్ నేరుగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. కేసీఆర్ నాయకత్వం పైన విశ్వాసం ప్రకటించారు. కవిత పైన చర్యల ద్వారా హరీష్ కు కేసీఆర్ సైతం బాసటగా నిలిచినట్లు స్పష్టం అవుతోంది. తన కుమార్తె సీటు కోసం లండన్ వెళ్లిన హరీష్ తిరిగి వచ్చిన వెంటనే కేసీఆర్ తో భేటీ కానున్నారు.

## ఆధారాలు చూపండి, లేదంటే చర్యలు తప్పవు

కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రంగా హెచ్చరించారు. వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలకు ఏవైనా ఆధారాలు ఉంటే వాటిని బయటపెట్టాలని ఆమె సవాల్ విసిరారు. అలా ఆధారాలు చూపించలేని పక్షంలో సివిల్, క్రిమినల్ చర్యలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆమె 'ఎక్స్' ఖాతాలో ఓ పోస్ట్ పెట్టారు.ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిన వైసీపీ... ఇప్పుడు ప్రభుత్వంపై నిర్లక్ష్యంగా బురద జల్లడమే పనిగా పెట్టుకుందని అనిత విమర్శించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం కించపరిచే ఉద్దేశంతో నేతలపై దుష్ప్రచారం చేయడం సరికాదని హితవు పలికారు. కల్పిత కథనాలను, అబద్ధాలను ప్రచారం చేయడాన్ని వాక్ స్వాతంత్ర్యంగా పరిగణించలేమని ఆమె తేల్చి చెప్పారు. తాము ఎప్పుడూ న్యాయమైన రాజకీయ చర్చను స్వాగతిస్తామని, కానీ ఉద్దేశపూర్వకంగా చేసే అసత్య ప్రచారాలను మాత్రం సహించే ప్రసక్తే లేదని ఆమె పేర్కొన్నారు."ఉద్దేశపూర్వక తప్పుడు ప్రచారాన్ని సహించేది లేదు. న్యాయమైన రాజకీయ చర్చను మేం స్వాగతిస్తాం. కానీ ఉద్దేశపూర్వక అబద్ధాలపై చట్టం పూర్తిస్థాయిలో కఠినంగా వ్యవహరిస్తుంది" అని మంత్రి అనిత తన పోస్టులో స్పష్టం చేశారు.

యూరియా కొరతపై ప్రశ్నించిన రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలానికి చెందిన రైతు లక్ష్మణ్ యాదవ్ ఇంటికి పోలీసులు వెళ్లడంపై ఎక్స్ వేదికగా ఇవాళ కవిత స్పందించారు. యూరియా కొరతపై ప్రశ్నించడమే నేరమా? ఇందిరమ్మ రాజ్యమంటే వేధింపులు, బెదిరింపులా అని నిలదీశారు. ఇందుకు సంబంధించిన వీడియోను షేర్ చేసిన ఎమ్మెల్సీ..కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గమిది అని మండిపడ్డారు. యూరియా కొరతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రైతు లక్ష్మణ్ యాదవ్ నిలదీశాడని పోలీసులు ఇంటికి వెళ్లి వేధింపులకు గురి చేశారు. కాంగ్రెస్ నాయకుడు ఫిర్యాదు చేయడమే ఆలస్యం అన్నట్టుగా పోలీసులు చట్టవ్యతిరేక చర్యలకు దిగుతున్నారు. ఇలాంటి దారుణాలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని హెచ్చరించారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శలు గుప్పించారు. యూరియా గురించి ప్రశ్నిస్తున్న వారిని వేధిస్తున్నారని మండిపడ్డారు. యూరియా కొరతపై ప్రశ్నించడమే నేరమా? అని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యమంటే వేధింపులు, బెదిరింపులా? అని అడిగారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో యూరియా కొరతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రైతు లక్ష్మణ్ యాదవ్ నిలదీశాడని పోలీసులు ఇంటికి వెళ్లి వేధింపులకు గురిచేశారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ నాయకుడు ఫిర్యాదు చేయడమే ఆలస్యం అన్నట్టుగా పోలీసులు చట్టవ్యతిరేక చర్యలకు దిగుతున్నారని విమర్శించారు. ఇలాంటి దారుణాలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని అన్నారు. పాలకుల మెప్పుకోసం ప్రజలను ఇబ్బంది పెడితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందనే విషయం గుర్తు పెట్టుకోవాలని కవిత హెచ్చరించారు.శత్రువులు ఎక్కడో ఉండరు.. ఇంట్లో మనచుట్టూనే తిరుగుతూంటారని ఈ మధ్య వచ్చిన ఒక సినిమా డైలాగుంది. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌కు ఈ మాట ఇప్పుడు అనుభవంలోకి వచ్చి ఉంటుందని అనిపిస్తోంది. కేసీఆర్ కుమార్తె కవిత అంత పని చేశారు మరి. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడంపై కాంగ్రెస్ ప్రభుత్వం దాడి, సీబీఐ విచారణ ప్రయత్నాలతోనే కేసీఆర్ సతమతమవుతున్న తరుణంలో ఉరుము లేని పిడుగు మాదిరి కవిత విరుచుకుపడ్డారు. నేరుగా ఏమీ అనకపోయినా, ఆమె వ్యాఖ్యలన్నిటికీ కేసీఆర్ బాధ్యుడవుతారన్నది బహిరంగ రహస్యం. కవిత వైఖరి కొన్ని నెలలుగా పార్టీకి కొరకరాని కొయ్యగా మారిన సంగతి తెలిసిందే. సోదరుడు పార్టీ వర్కింగ్ అధ్యక్షుడు కేటీఆర్‌ను విమర్శించడమే కాకుండా.. అధినేత కేసీఆర్ చుట్టూ దయ్యాలున్నాయంటూ దనుమాడిన సంగతి ప్రజలందరికీ తెలుసు. వీటన్నింటినీ ఓపికగా సహించిన కేసీఆర్ కాళేశ్వరం విషయంలో కాంగ్రెస్, బీజేపీలకు ఆయుధాన్నిచ్చేలా వ్యవహరించడంతో సహించలేకపోయారు. పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. కవిత కూడా పార్టీకి రాజీనామా చేసి ఒక రకంగా తండ్రితో బంధాలు తెంచుకున్నారు.

## గుంటూరు తురకపాలెంలో అంతుచిక్కని వ్యాధితో 35మంది మృతి

ఆమె మండిపడ్డారుట రాష్ట్రంలో వైద్యారోగ్య శాఖ ఉన్నట్టా లేనట్టా? గత 5 నెలలుగా వరుస మరణాలు సంభవిస్తుంటే వైద్యారోగ్య శాఖ ఈ రాష్ట్రంలో ఉన్నట్లా ? లేనట్లా ? అంటూ వైఎస్ షర్మిల ప్రశ్నించారు. ఇప్పటిదాకా 35 మంది ఒకేవిధంగా మృత్యువాత పడితే కారణం కనుక్కొని అరికట్టకపోవడం సిగ్గుచేటు అంటూ కూటమి ప్రభుత్వాన్ని తూర్పారబట్టారు. అంతుచిక్కని వ్యాధి ఇంకా ఎంతమందిని బలి గోరుతుందోనని గ్రామస్థులు హడలిపోతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమని షర్మిల అన్నారు.ఉన్నతస్థాయి కమిటీ వేసి మరణాలకు గల కారణాలను తెలుసుకోవాలి ప్రజలు ప్రాణభయంతో విలవిల్లాడుతుంటే మహమ్మారిని అదుపు చేయకపోవడం అత్యంత బాధాకరం అంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని పేర్కొన్న వైయస్ షర్మిల తురకపాలెం మృత్యుఘోషపై వెంటనే స్పందించాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైద్యారోగ్య శాఖ పరంగా తక్షణం ఉన్నతస్థాయి కమిటీ వేయాలని ఆమె కోరారు.గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికి అన్ని రకాల మెడికల్ టెస్టులు నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు . అసలు తురకపాలెం లో మరణాలకు కల్తీ నీళ్ల కారణమా ? కల్తీ లిక్కర్ తో సంభవిస్తున్న మరణాలా ? అనేది అధ్యయనం చేయాలని, గ్రామంలో పారిశుధ్య లోపమా ? ఇంకేమైనా కారణం ఉందా ? అనేది తెలుసుకోవాలన్నారు.అంతుచిక్కని మరణాలకు గల కారణాలను వెంటనే తేల్చి నివారణ చర్యలు చేపట్టాలని వై.ఎస్ షర్మిల కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సకాలంలో ప్రభుత్వం స్పందించని కారణంగా జరిగిన మరణాలకు భాధ్యత వహించి ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షలు పరిహారం అందించాలని డిమాండ్ చేస్తున్నాం అని ఏపీసీసీ చీఫ్ వైయస్ షర్మిల పేర్కొన్నారు.గుంటూరు జిల్లాలోని తురకపాలెం గ్రామంలో అంతుచిక్కని మరణాలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. గత ఎనిమిది నెలల వ్యవధిలో ఏకంగా 32 మంది గ్రామస్థులు అనుమానాస్పద రీతిలో మరణించడంతో స్థానికులు భయంతో వణికిపోతున్నారు. ఒకరి తర్వాత ఒకరు మృత్యువాత పడుతుండటంతో అసలేం జరుగుతుందో తెలియక తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఈ వరుస మరణాలపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతుండగా, ఇది ప్రభుత్వ వైఫల్యమేనని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.వివరాల్లోకి వెళితే, తురకపాలెం ఎస్సీ కాలనీలో సుమారు 250 కుటుంబాలు నివసిస్తున్నాయి. ఈ కుటుంబాలన్నీ తాగునీటి అవసరాల కోసం స్థానికంగా ఉన్న ఒక క్వారీ కుంటపైనే ఆధారపడి ఉన్నాయి. అయితే, ఈ నీరు కలుషితం కావడం వల్లే మరణాలు సంభవిస్తున్నాయా? లేక మరేదైనా అంతుచిక్కని వ్యాధి ప్రబలిందా? అనే కోణంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. కలుషిత నీటి నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం పంపారు. నివేదికలు వచ్చిన తర్వాతే మరణాలకు గల కచ్చితమైన కారణం తెలుస్తుందని అధికారులు చెబుతున్నారు. అయితే, నెలలు గడుస్తున్నా మరణాలు ఆగకపోవడంతో గ్రామస్థుల్లో భయం రెట్టింపవుతోంది.ఈ విషాద ఘటనలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా స్పందించారు. కూటమి ప్రభుత్వ వైఫల్యానికి తురకపాలెం మరణాలే నిదర్శనమని ఆమె విమర్శించారు. "గత 5 నెలలుగా వరుస మరణాలు సంభవిస్తుంటే రాష్ట్రంలో వైద్యారోగ్య శాఖ ఉన్నట్లా? లేనట్లా? ఇప్పటికి 35 మంది ఒకే విధంగా చనిపోతే కారణం కనుక్కొని, నివారించకపోవడం సిగ్గుచేటు" అని ఆమె మండిపడ్డారు.

## 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు తెలంగాణ అడుగులు

హైదరాబాద్: మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు తెలంగాణ రాష్ట్రం వేగంగా అడుగులు వేస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ లో మోతిలాల్ ఓస్వాల్ ఎగ్జిక్యూటివ్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. యువ రాష్ట్రం ప్రపంచంతో పోటీపడుతోందని, రాష్ట్ర అభివృద్ధి కోసం ఐఎస్‌బీ విద్యార్థులు సహకరించాలని కోరారు. ప్రభుత్వం విద్యారంగంపై ఎవరూ ఊహించనిరీతిలో పెట్టుబడులు పెడుతుందని తెలిపారు. విద్యపై పెట్టుబడి రాష్ట్ర ప్రగతికి ఉపయోగపడుతుందని ప్రజా ప్రభుత్వం సంపూర్ణంగా విశ్వసిస్తుందని చెప్పారు.రాష్ట్ర విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను పూర్తి ఉచితంగా అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభిస్తున్నామని తెలిపారు. 25 ఎకరాల విస్తీర్ణంలో రూ.200 కోట్ల పెట్టుబడితో ఒక్కో పాఠశాల నిర్మిస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 104 పాఠశాలల నిర్మాణం ప్రారంభించినట్లు వివరించారు. విద్యార్థులు కళాశాల విద్య పూర్తి చేసుకొని బయటకు వెళ్లగానే ఉద్యోగం పొందేలా స్కిల్ యూనివర్సిటీలో సిలబస్ రూపొందించి అమలు చేస్తున్నట్లు తెలిపారు. స్కిల్ యూనివర్సిటీలో సిలబస్ ఎలా ఉండాలి అనేది పారిశ్రామికవేత్తలతో మాట్లాడి రూపొందిస్తామని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం నేర్చుకోవడానికి ఇష్టపడతారని... రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఐఎస్‌బీలో 5 రోజులపాటు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం రూపొందించి అమలు చేయాలని నిర్వాహకులను డిప్యూటీ సీఎం కోరారు.విద్యా రంగంపై రాష్ట్ర ప్రభుత్వం ఎవ్వరు ఊహించని రీతిలో పెట్టుబడులు పెడుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.విద్యపై పెట్టుబడి రాష్ట్ర ప్రగతికి ఉపయోగపడుతుందని మా ప్రభుత్వం నమ్ముతోందన్నారు. ఇవాళ హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ లో మోతిలాల్ ఓస్వాల్ ఎగ్జిక్యూటివ్ సెంటర్ ను ప్రారంభించిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడారు. కళాశాల విద్యను పూర్తి చేసుకుని బయటకు వెళ్లగానే విద్యార్థులు ఉద్యోగాలు పొందే విధంగా స్కిల్ యూనివర్సిటీలో సిలబస్ రూపొందించి అమలు చేస్తున్నట్టు తెలిపారు. పారిశ్రామిక వేత్తలతో మాట్లాడి స్కిల్ యూనివర్సిటీ సిలబస్ రూపొందిస్తామన్నారు.యువ రాష్ట్రమైన తెలంగాణ ప్రపంచంతో పోటీపడుతోందని, రాష్ట్ర అభివృద్ధి కోసం ఐఎస్ బీ విద్యార్థులు సహకరరించాలని కోరారు. రాష్ట్ర విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను పూర్తిగా ఉచితంగా అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఐఎస్ బీలో 5 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం రూపొందించి అమలు చేయాలని నిర్వాహకులను భట్టి విక్రమార్క కోరారు. తెలంగాణ రైజింగ్ 2047 పేరుతో మూడు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు.

# రైతు సమస్యలపై కూటమి సర్కార్ మొద్దునిద్ర

- 9న రాష్ట్ర వ్యాప్త ఆందోళనలతో ప్రభుత్వం కళ్ళు తెరిపిద్దాం
- పిలుపునిచ్చిన వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి
- తాడేపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎరువుల బ్లాక్ మార్కెట్ పై 'అన్నదాత పోరు' పోస్టర్‌ను ఆవిష్కరించిన పార్టీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి
- కూటమి నేతల కనుసన్నల్లోనే యూరియా బ్లాక్ దందా
- యూరియా అడిగిన రైతులపై సర్కార్ వేధింపులు
- రాష్ట్రంలో అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు దూరం
- అన్నదాత గోడును పట్టించుకోని దుర్మార్గపు ప్రభుత్వం
- రైతులతో కలిసి ఆందోళనలతో ప్రభుత్వ మెడలు వంచుదాం
- రైతులకు న్యాయం జరిగే వరకు పోరు
- వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి డిమాండ్



ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి సర్కార్ రైతు సమస్యలపై మొద్దునిద్ర పోతోందని, అన్నదాతల పట్ల నిర్లక్ష్యంతో ఉన్న ఈ ప్రభుత్వం కళ్ళు తెరిపించేందుకే ఈ నెల 9న రాష్ట్ర వ్యాప్తంగా వైయస్ఆర్‌సీపీ ఆందోళనలు చేపట్టనుందని పార్టీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఈ మేరకు శనివారం పార్టీ నాయకులతో కలిసి 'అన్నదాత పోరు' పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు కనీసం అవసరమైన మేరకు యూరియాను కూడా అందించలేని ఒక అసమర్థ పాలనను చూస్తున్నామని మండిపడ్డారు. కృత్రిమ కొరతను సృష్టించి, యూరియా బ్లాక్ మార్కెట్ దందాతో కూటమి నేతలు రూ.కోట్లు దండుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దుర్మార్గమైన ఈ ప్రభుత్వం మెడలు వంచి, రైతులకు న్యాయం జరిగే వరకు వైయస్ఆర్‌సీపీ పోరాడుతుందని స్పష్టం చేశారు. ఇంకా ఆయనేమన్నారంటే...రైతు సమస్యల విషయంలో మొద్దు నిద్రపోతున్న ప్రభుత్వాన్ని మేల్కొల్పడం కోసం వైయస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఈనెల 9వ తారీఖున పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ గారి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్డీవో కేంద్రాల వద్ద శాంతియుతంగా నిరసన తెలియజేసిన అనంతరం ఆర్డీవోలకు వినతిపత్రాలు అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వైయస్సార్‌సీపీ నాయకులు, రైతుసంఘాల ప్రతినిధులు పాల్గొంటారు. దీనికి సంబంధించిన 'అన్నదాత పోరు' పోస్టర్ ను ఆవిష్కరించడం ద్వారా దీనిని ప్రజల్లోకి తీసుకువెళుతున్నాం. ఈ రోజే అన్ని జిల్లా కేంద్రాల్లో ఇదే పోస్టర్ లాంచ్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. రేపు నియోజకవర్గ కేంద్రాల్లో, మర్నాడు అన్ని మండల కేంద్రాల్లో పోస్టర్ ఆవిష్కరించడం జరుగుతుంది. రైతులు, వ్యవసాయ సంఘాలతో కలసి ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై నిరసన గళాన్ని వినిపిస్తాం. తక్షణం ప్రభుత్వం స్పందించి రైతాంగ డిమాండ్‌లపై దిగిరావాలి. యూరియా బ్లాక్ మార్కెటింగ్‌ని అరికట్టి ఎమ్మార్పీ ధరలకే రైతులందరికీ సక్రమంగా పంపిణీ చేయాలి. ఇన్‌పుట్ సబ్సిడీ, క్రాప్ ఇన్సూరెన్స్ చెల్లించాలి. టమాట, ఉల్లి, చీనీ, బొప్పాయితో పాటు రైతులు పండించే అన్ని పంటలకు మద్దతు ధర చెల్లించాలి. గత వైయస్సార్‌సీపీ హయాంలో మాదిరిగా ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి మార్కెట్‌లో పోటీ పెంచాలి. ప్రైవేటు వ్యాపారులతో సమావేశాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు ఒప్పించి రైతులకు అండగా నిలబడాలి. లేని పక్షంలో బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా వైయస్సార్‌సీపీ ఆధ్వర్యంలో రైతు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం.

**- వైయస్ జగన్ హయాంలో రైతే-రాజు**

వైయస్ జగన్ గారి నాయకత్వంలో గత అయిదేళ్ళ పాలనలో రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో ఎన్నో విప్లవాత్మక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఆయన పాలనలో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో ఎప్పుడూ లేనివిధంగా వ్యవసాయం రంగంలో వినూత్న మార్పులు చోటు చేసుకున్నాయి. విత్తనం నుంచి విక్రయం వరకు అడుగడుగునా రైతన్నను చేయి పట్టి నడిపించారు. వ్యవసాయాధారిత రాష్ట్రంగా ఉన్న ఏపీలో 20 ఏళ్లలో జరగని అభివృద్ధిని ఐదేళ్లలోనే చేసి చూపించారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన 15 నెలల్లోనే ఐదేళ్లలో నిర్మించిన వ్యవస్థలను, తీసుకొచ్చిన మార్పులను సమూలంగా నాశనం చేశారు. ఏ రంగం చూసినా అరాచకం తప్ప అభివృద్ధి శూన్యం అనేది కనిపిస్తోంది. ప్రశాంతంగా నడుస్తున్న వ్యవస్థల్లో కూడా సంక్షోభం సృష్టించి దోచుకుంటున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా యూరియా కొరతను సృష్టించి రైతు సంక్షేమాన్ని పణంగా పెట్టి మరీ దోచుకుతింటున్నారు. అతివృష్టి, అనావృష్టితో ఇబ్బంది పడిన సందర్భాల్లో రైతులను ఆదుకునే విధంగా గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో పంట నష్టపరిహారం అందజేస్తే నేడు కూటమి పాలనలో దాని ఊసే లేదు. ఏ డిపో దగ్గర చూసినా కిలోమీటర్ల దూరం యూరియా కోసం రైతులు నిలబడిన క్యూలైన్లు కళ్లముందే కనిపిస్తున్నా సీఎం చంద్రబాబు మాత్రం ఎరువుల కొరత లేదని ఎలా చెప్పుకుంటున్నారో తెలియడం లేదు. 2014-19 మధ్య టీడీపీ హయాంలో ఉన్న దారుణమైన పరిస్థితులను 15 నెలల్లోనే తీసుకొచ్చారు. ఎరువులను అక్రమంగా నిల్వచేసి కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. రైతులే రోడ్డెక్కి ప్రశ్నిస్తుంటే వారికి వైయస్సార్‌సీపీ ముద్ర వేయడం, బొక్కలో వేస్తామని రైతుల్ని సాక్షాత్తు ముఖ్యమంత్రి స్థానంలో ఉండి చంద్రబాబు బెదిరిస్తున్నారు.

**- చంద్రబాబు పాలనలో రైతుకు నిత్యం కష్టాలే**

కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. కొన్ని ప్రాంతాల్లో ఎరువుల కొరత ఉంటే, మరికొన్ని ప్రాంతాల్లో పంట నష్ట పరిహారం ఇవ్వడం లేదు. వరి, పొగాకు, ఉల్లి, చీనీ, మామిడి, అరటి.. ఇలా రాష్ట్రమంతటా రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఉండటం లేదు. వైయస్సార్‌సీపీ దీనిపై నిరసనలు వ్యక్తం చేసి ప్రశ్నించినప్పుడు మాత్రం హడావుడిగా కేంద్రానికి లేఖ రాసేసి చేతులు దులిపేసుకుంటున్నాడు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఏడాదిన్నర పాలనలో ఏనాడూ రైతులను ఆదుకునే చిన్న ప్రయత్నం కూడా చేయలేదు. వ్యవసాయాన్ని గాలికొదిలేసిందే కాకుండా యూరియా ఎక్కువ వాడితే కేన్సర్ వస్తుందని ముఖ్యమంత్రి ఉచిత సలహాలిస్తున్నాడు. యూరియా కొరత గురించి ప్రశ్నిస్తేనే ఆయన ఇలాంటివన్నీ చెబుతుంటారు. ఇన్ని విషయాలు తెలిసిన వ్యక్తి ఇవన్నీ తన పాలసీలో ఎందుకు ప్రకటించలేదు? బాధ్యతగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష వైయస్సార్‌సీపీని ఫేక్ పార్టీ అని, తొక్కి పడేస్తా అని బెదిరిస్తున్నాడు. చరిత్రలో నియంతలు కూడా ప్రజా సమస్యల విషయంలో ఇంత దారుణంగా వ్యవహరించి ఉండరు. ప్రజల నుంచి నేరుగా అధికారం తెచ్చుకుని ఉంటే ఆయనకివన్నీ తెలుస్తాయి. ఎప్పుడూ ఏదో ఒక పార్టీ మీద ఆధారపడి, లేదా వెన్నుపోటు పొడిచి అధికారంలోకి వస్తున్నాడు కాబట్టే ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధి, బాధ్యత చంద్రబాబుకి లేదు. కాబట్టే ఆయనకు ప్రజాసమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధి, బాధ్యత, ప్రజాస్వామ్యం అంటే గౌరవం లేదు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, మురుగుడు హనుమంతరావు, రుహుల్లా, మొండితోక అరుణ్ కుమార్, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసులు, మాజీ ఎంపీ నందిగం సురేష్, పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు టీజేఆర్ సుధాకర్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకరావు, మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు అంకంరెడ్డి నాగ నారాయణమూర్తి, వైయస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.రవిచంద్ర, ఇతర వైయస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవ జీవనసరళిని మార్చేదే భగవద్గీత

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**



మానవ జీవన సరళని మార్చేది భగవద్గీత ఒకటేనని శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లెంబాకం మునికృష్ణారెడ్డి తెలిపారు శనివారం ఆయన శ్రీకాళహస్తి దేవస్థానం ఏఈఓ మోహన్ కి భగవద్గీత మకరందాన్ని అందజేశారు ఈ సందర్భంగా మల్లెంబాకం మునికృష్ణారెడ్డి మాట్లాడుతూ నా దేశం ఒక భవద్గీత, నా దేశం అగ్నిపురిత సీత, నా దేశం కరుణ తరంగా, నా దేశం ఉత్తరంగ తరంగా గంగా అని, శ్రీ శ్రీ పలికిన పలుకులు అమృత సత్యం అని. ప్రతి ఒక్కరికి భగవద్గీత మార్గం చూపించి సత్ప్రవర్తన నడిపించడానికి నా వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు నేటి ఈ ఉరుకుల పరుగుల జీవన వ్యవస్థలో తమ గమ్యాన్ని మరిచి అడ్డదిడ్డంగా వ్యవహరిస్తున్నారని ప్రతి ఒక్కరు సరైన మార్గంలో నడవాలంటే తమ సమస్యల నుంచి పరిష్కారం లభించాలంటే మానసిక ప్రశాంతతతో మనిషి జీవనము కొనసాగాలంటే భగవద్గీత చదవటం వినడం ఒక్కటే సరైన మార్గమని తెలిపారు ప్రతి ఒక్కరు ప్రతినిత్యం భగవద్గీతను ఆచరించి సరైన మార్గంలో జీవన విధానాన్ని కొనసాగించాలని పేర్కొన్నారు భగవద్గీత చదవాలని కోరిక ఉన్నవారు నన్ను సంప్రదిస్తే వారికి ఉచితంగా భగవద్గీత మకరందాన్ని అందచేస్తానని తెలియజేశారు.

## ఇల్లు కాలిపోయిన బాధితురాలును పరామర్శించిన MLA చిర్రి బాలరాజు గారూ

**- బాధితురాలికి సహాయం చేసిన జనసేన**




వేలేరుపాడు మండలంలోనీ రేపాకగొమ్ము గ్రామంలో శుక్రవారం రాత్రి తెల్లం బాయమ్మ అనే మహిళ ఇల్లు కాలిపోయినది. ఇల్లు కాలిపోయిన సమాచారం తెలుసుకున్న జనసేన పార్టీ నాయకులు పార్టీ తరుపున బాధితురాలి కుటుంబానికి 5 వేల రూపాయల నగదు,25 కేజీల బియ్యం,వంట సామాగ్రి అందజేయడం జరిగింది.అదేవిధంగా పోలవరం నియోజకవర్గం చిర్రి బాలరాజు గారికి ఆదినారాయణ ఫోనులో సమాచారం ఇవ్వగా చిర్రి బాలరాజు గారు బాధితురాలిని చరవాణిలో పరామర్శించి ధైర్యం చెప్పారు.కూటమి ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని అన్నారు.అదేవిధంగా త్వరలోనే వేలేరుపాడు వస్తాను తప్పకుండా నిన్ను కలుస్తాను అని ఆమెకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పోడియం తులసి, రాయల రవి,దేవిరెడ్డి సుధాకర్,కోడూరి నాగు, మంచర్ల సమ్మయ్య, గుండరపు శివకృష్ణ, కమ్మచిచ్చు సాంబ,కుర్రు శ్రీను, కారం సిద్దు, గ్రామస్తులు కడియం శివరాజు,తెల్లం శివ,ఆసి వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# ట్రంప్ పట్ల మోడీ మెతక వైఖరి వీడాలి

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**



అమెరికా సుంకాల పట్ల మోడీ మెతక వైఖరి వీడాలని సీపీఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి స్పష్టం చేశారు. అదానీ అవసరాల కోసం కాకుండా దేశ ప్రజల ప్రయోజనాల దృష్ట్యా నిర్ణయాలు జరగాలని డిమాండ్ చేశారు. స్థానిక పెండ్లిమండపం వద్ద శనివారం వామపక్షాల ఆధ్వర్యంలో భారత్ పై ట్రంప్ సుంకాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ట్రంప్ భారత్ పై విధించిన 50 శాతం సుంకాల వల్ల టెక్స్‌టైల్స్, గార్మెంట్స్ వంటి ఉత్పత్తుల ధరలు ఘోరంగా పడిపోయాయన్నారు. దేశ సముద్ర ఉత్పత్తుల్లో 40శాతం ఎగుమతులు ఆంధ్రప్రదేశ్ నుండి అవుతున్నాయనీ, ఏటా సుమారు రూ.2 వేల కోట్ల డాలర్ల విలువైన వ్యాపారం జరుగుతున్నట్లు గుర్తు చేశారు. రొయ్యల ధరలు ఘోరంగా పడిపోవడంతో సముద్ర తీర ప్రాంతాల్లోని ఆక్వా రైతులు తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్నారని వాపోయారు. అలాగే గార్మెంట్స్, టెక్స్‌టైల్స్ రంగాల్లో పని చేస్తున్న వేలాది మంది కార్మికులకు ఉపాధిక గండం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలా ఎన్నో రకాలుగా ట్రంప్ సర్కారు భారత ప్రయోజనాల్ని, సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తున్నా కేంద్రంలోని మోడీ సర్కారు కిమ్మనకపోవడం గర్హనీయమని విమర్శించారు. మన దేశ ప్రయోజనాలు, సార్వభౌమత్వ పరిరక్షణ కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిలబడాలని డిమాండ్ చేశారు. సిపిఐ నేతలు కత్తి రవి, మల్లికార్జున్, సీపీఎం నేతలు వేణు, కుమార్, రాపూరు సుబ్రమణ్యం, గురునాధం, అన్వర్ బాషా, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## టంప్ సుంకాలపై వామపక్షాల నిరసన



కుక్కునూరు : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధిస్తున్న సుంకాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకించాలని డిమాండ్ చేస్తూ వామపక్షాల కుక్కునూరు మండల నాయకులు శనివారం నిరసన వ్యక్తం చేశారు.ఈ నిరసనలో నాయకులు మాట్లాడుతూ.. భారతీయ సరుకుల దిగుమతులపై సుంకాన్ని 50 శాతానికి పెంచుతూ ట్రంప్ తీసుకున్న నిర్ణయంతో భారత ఉత్పత్తులపై తీవ్ర ప్రభావం పడిందన్నారు. ఆక్వా, టెక్స్ టైల్స్, గార్మెంట్స్ వంటి ఉత్పత్తుల ధరలు ఘోరంగా పడిపోయాయిని పేర్కొన్నారు.ఇన్ని విధాలుగా ట్రంప్ సర్కార్ భారత ప్రయోజనాలని,సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తున్నా కేంద్రంలోని మోడీ నోరుమెదపడం లేదని ఆరోపించారు.ట్రంప్ సహా అమెరికా పెత్తనందార్లు మన దేశాన్ని అవమానించి ప్రకటనలు చేస్తున్నా మోడీ ప్రభుత్వం కిమ్మనడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో వామపక్షాల నాయకులు కొన్నె .లక్ష్మయ్య,వరకా. శ్యామల,కురాకుల. బాబూరావు,సోయం.చందర్ రావు,కె. కల్లయ్య,

# శాస్త్రోక్తంగా శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో పవిత్ర సమర్పణ

**తిరుచానూరు, గాయత్రి వార్తలు:**

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో జరుగుతున్న పవిత్రోత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ నిర్వహించారు.ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన, నిత్యార్చన చేపట్టారు. ఆ తరువాత ఉదయం 11.30 గంటల నుండి పవిత్ర సమర్పణ నిర్వహించారు. ఇందులో అమ్మవారి మూలమూర్తికి, ఉత్సవర్లకు, ఉప ఆలయాలకు, పరివార దేవతలకు, విమానప్రాకారానికి, ధ్వజస్తంభానికి పవిత్రాలు సమర్పించారు.కాగా, సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు యాగశాలలో ఆరాధన, హోమాలు, నివేదన, తీర్థప్రసాద గోష్టి తదితర వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. నేడు ఆదివారం ఉదయం సుప్రభాతం అనంతరం సహస్రనామార్చన, నిత్యార్చన శుద్ధి చేపడుతారు. అనంతరం యాగశాలకు ఉత్సవమూర్తులు వేంచేపు చేస్తారు. యాగశాలలో హోమాలు, మహాపూర్ణాహుతి, శాంతి హోమం, పవిత్ర విసర్జనము, నివేదన, కుంభప్రోక్షణ, తీర్థప్రసాద వినియోగం చేపడుతారు. ఉదయం 10.00 గం.ల నుండి 11.30 గం.ల వరకు శ్రీకృష్ణస్వామి మఖమండపంలో స్నపన తిరుమంజనం, చక్రస్నానం చేపడుతారు. అటు తర్వాత పలు వైదిక కార్యక్రమాల తర్వాత ఆదివారం చంద్రగ్రహణంలో భాగంగా మధ్యాహ్నం 02.15 గం.లకు ఆలయాన్ని మూసివేస్తారు.ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, ఆలయ అర్చకులు, సూపరింటెండెంట్ రమేశ్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ లు పాల్గొన్నారు.






# న్యాయవాది కీర్తి సురేశ్

పెళ్లి తర్వాత తన రాబోయే ప్రాజెక్టుల్ని పరుగులు పెట్టిస్తోంది అందాల తార కీర్తి సురేశ్. ఇప్పుడీ తార మరో మహిళా ప్రాధాన్య కథతో ప్రేక్షకుల్ని అలరించడానికి సిద్ధమైంది. ఆమె ఓ కోర్టు రూమ్ డ్రామాలో ప్రధాన పాత్రలో నటిస్తుంది. దర్శకుడు మిస్కిన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రవీణ్ ఎస్ విజయ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ.. ఇన్‌స్టా వేదికగా ఓ పోస్ట్ పెట్టింది నిర్మాణ సంస్థ డ్రమ్‌స్టిక్స్ ప్రొడక్షన్స్. 'తీర్పు గురించి చెప్పలేం కానీ మలుపులు మాత్రం కచ్చితంగా ఉంటాయ"నే వ్యాఖ్యను జోడించింది. ఇంకా పేరు ఖరారు కానీ ఈ చిత్రంలో ఒక శక్తిమంతమైన మహిళా న్యాయవాదిగా కనిపించనుంది కీర్తి. సంక్లిష్టమైన కేసులు, ఊహించని మలుపులతో ఆసక్తికరంగా దీన్ని తీర్చిదిద్దుతున్నారని, త్వరలో ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాల్ని వెల్లడించనున్నారని చిత్ర వర్గాలు తెలిపాయి.

# అక్షయ్ కుమార్ రూ.5 కోట్ల విరాళం.. సేవగా భావిస్తున్నానని వ్యాఖ్య



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంజాబ్ అతలాకుతలమైంది. గత 37ఏళ్లలో అత్యంత గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటోంది. బాధితులను ఆదుకోవడానికి ఇప్పటికే పలువురు సినీ ప్రముఖులు ముందుకొచ్చారు. బాలీవుడ్ ప్రముఖ నటుడు అక్షయ్ కుమార్ తన వంతుగా రూ. 5 కోట్ల విరాళం ప్రకటించారు. తాను పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో ఆ ప్రస్తావన రాగా.. అది ప్రజలకు చేసే సేవగా భావిస్తున్నానని, విరాళం అనుకోవట్లేదని అన్నారు. డొనేషన్ అన్న పదమే తనకు నచ్చదని పేర్కొన్నారు. "డొనేట్ చేసేందుకు నేనెవరిని? ఇతరులకు సాయం చేయడానికి అవకాశం వచ్చిన ప్రతిసారి అదృష్టంగా భావిస్తుంటా. అది నా దృష్టిలో సేవ మాత్రమే. ఇప్పుడు నేను చిన్న సాయం చేశానంతే" అని పేర్కొన్నారు. చెన్నైలో గతంలో సంభవించిన వరదలు, కొవిడ్ సమయంలోనూ అక్షయ్ తన వంతు సాయం చేశారు. 'భారత్ కీ వీర్'లో భాగంగా పలు సైనిక కుటుంబాలకు మద్దతిచ్చారు.

## చెప్పవే చిరుగాలి

నాగ ప్రణవ్, కావేరి కర్ణిక, ఆద్య రెడ్డి ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన చిత్రం 'ఓ చెలియా'. ఎం.నాగ రాజశేఖర్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. రూపా శ్రీ కొపురు నిర్మాత. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ సినిమా ప్రచార కార్యక్రమాలు మొదలయ్యాయి. 'నువ్వే చెప్పు చిరుగాలి...' అంటూ సాగే ఈ చిత్రంలోని పాటని ప్రముఖ కథానాయకుడు మంచు మనోజ్ ఇటీవల విడుదల చేశారు. ఎం.ఎం.కుమార్ స్వరకల్పనలోని ఈ గీతాన్ని సుధీర్ బగడి రచించగా, సాయిచరణ్ ఆలపించారు. "ఒక మంచి ప్రేమకథతో రూపొందుతున్న చిత్రమిది. ప్రేక్షకులకు ఓ కొత్త అనుభూతిని పంచుతుంది. నాయకానాయికల మధ్య కెమిస్ట్రీ ఆకట్టుకుంటుంది. 'నువ్వే చెప్పు చిరుగాలి...' పాటకి మంచి స్పందన లభిస్తోంది. త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీని ప్రకటిస్తామ"ని తెలిపాయి సినీ వర్గాలు.



# త్రిప్తికి తల్లిగా మాధురి

బాలీవుడ్ సీనియర్ నటి మాధురీ దీక్షిత్, నటి త్రిప్తి దిమ్రీ మరోసారి తెరను పంచుకోనున్నారు. కామెడీ డ్రామాగా తెరకెక్కుతోన్న 'మా బెహెన్' చిత్రంలో వీళ్లిద్దరూ కలిసి తల్లీ కూతుళ్లుగా నటించనున్నారు. ఇప్పటికే ఈ ఇద్దరూ "భూల్ భులయ్యా 3'లో కలిసి నటించారు. సురేశ్ త్రివేణి దర్శకుడు. ఈ సినిమా తల్లీకూతుళ్ల బంధం నేపథ్యంలో రాబోతుంది. ఇందులో మాధురి.. త్రిప్తికి తల్లిగా నటించనున్నారు. ఈ చిత్రం ప్రేమ, వారసత్వం వివిధ తరాల మధ్య తరచుగా జరిగే ఘర్షణల ఇతివృత్తాలను తెలియజేస్తుంది. ఈ సినిమా భావోద్వేగాలతో పాటు కుటుంబాలు ఇష్టపడే వినోదాత్మక ప్రయాణంగా సాగుతుందని బాలీవుడ్ వర్గాల సమాచారం. ఈ సినిమా కథ మూడు ప్రధాన పాత్రల చుట్టూ తిరుగుతుంది. ఇందులో శార్దూల్ భరద్వాజ్, రవి కిషన్ తదితరులు నటించనున్నారు.



# ఆ సినిమా 60 సార్లు చూశాను: సందీప్ వంగా

'బాహుబలి 2' ఇంటర్వెల్ సీన్ చూసిన తర్వాత తనకు 'అర్జున్ రెడ్డి' విషయంలో భయం వేసిందని దర్శకుడు సందీప్ వంగా అన్నారు. 'జయమ్ము నిశ్చయమ్మురా'కార్యక్రమంలో సందీప్ కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. నటుడు జగపతి బాబు హోస్ట్‌గా వ్యవహరిస్తున్న ఈ టాక్ షో 'జీ 5' లో స్ట్రీమింగ్ అవుతోంది. తాజా ఎపిసోడ్‌కు రామ్ గోపాల్ వర్మ, సందీప్ వంగా అతిథులుగా హాజరయ్యారు. రామ్ గోపాల్ వర్మ గురించి సందీప్ మాట్లాడుతూ.. "ఆయన ఎన్నో విషయాల్లో నాకు గురువు. ఆయన చిత్రాలు చూసి తెలియని విషయాలు నేర్చుకున్నా. 'సత్య' సినిమా 50, 60 సార్లు చూశాను. అది చూసే ఎడిటింగ్ నేర్చుకున్నా" అని చెప్పారు."నేను ఇప్పటి వరకూ చూసిన సినిమాల్లో 'బాహుబలి 2' ఇంటర్వెల్ హైలైట్. దానికి మించిన ఇంటర్వెల్ సీన్ ఇప్పటి వరకూ లేదు. అది చూసి నా స్టూడియోకు వచ్చి 'అర్జున్ రెడ్డి' ఇంటర్వెల్ సీన్ చూశాను. ప్రేక్షకులకు నచ్చుతుందా లేదా అని ఒక్క నిమిషం భయం వేసింది. ఇంటర్వెల్ కూడా గొప్పగా ఉండాలని రాజమౌళి నిరూపించారు. 'అర్జున్‌రెడ్డి' ట్రైలర్ విడుదలయ్యాక ప్రేక్షకుల స్పందన చూసి నాకు ధైర్యం వచ్చింది" అని చెప్పారు.ప్రభాస్ హీరోగా తాను తెరకెక్కించనున్న 'స్పిరిట్' అప్‌డేట్‌ను సందీప్ షేర్ చేశారు. "ఏ సినిమాకు అయినా షూటింగ్ కంటే ముందే బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ సిద్ధం చేసుకుంటే చాలా సమయం మిగులుతుంది. ఈ విషయం నాకు 'అర్జున్ రెడ్డి' సమయంలో తెలియలేదు. 'యానిమల్' చిత్రీకరణకు ముందే 80 శాతం మ్యూజిక్ వర్క్ పూర్తి చేశాం. ఇప్పుడు 'స్పిరిట్'కు అదే పని చేస్తున్నా. ఇప్పటి వరకూ 70 శాతం బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ రెడీ అయిపోయింది. ప్రభాస్ స్వీట్ పర్సన్. పెద్ద స్టార్ కాబట్టి అతడితో వర్క్ చేయడం ఎలా ఉంటుందో అనుకున్నాను. కానీ, ఎలాంటి ఇబ్బందులు ఉండవని అర్థమైంది. త్వరలోనే షూటింగ్ ప్రారంభించనున్నాం . అప్పుడు ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలు పంచుకుంటాను" అని సందీప్ వంగా తెలిపారు.

# శంకరవరప్రసాద్ ఆటాపాటా



కథానాయకుడు చిరంజీవి.. దర్శకుడు అనిల్ రావిపూడి కలయికలో రూపొందుతున్న చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు'. సాహు గారపాటి, సుష్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. నయనతార కథానాయిక. వెంకటేశ్ ప్రత్యేక పాత్రలో కనువిందు చేయనున్నారు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా శుక్రవారం నుంచి కొత్త షెడ్యూల్‌ను ప్రారంభించుకున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. సెప్టెంబరు 19వరకు కొనసాగనున్న ఈ షెడ్యూల్‌లో రెండు పాటల్ని చిత్రీకరించనున్నారు. ఇక అక్టోబరు 5నుంచి మొదలు కానున్న మరో షెడ్యూల్‌లో వెంకటేశ్ భాగం కానున్నట్లు నిర్మాత సాహు గారపాటి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. వినోదం, యాక్షన్ అంశాల మేళవింపుతో రూపొందుతున్న ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సంక్రాంతి సందర్భంగా థియేటర్లలోకి రానుంది. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతమందిస్తుండగా.. సమీర్ రెడ్డి ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు.

# ప్రధానికి నాగ్ అశ్విన్ విజ్ఞప్తి



జీఎస్టీ సంస్కరణలతో చిత్రసీమలో ఒకపక్క హర్షం వ్యక్తం అవుతుంటే... మరోవైపు రూ.100 లోపు ఉన్న సినిమా టికెట్లపై మాత్రమే భారం తగ్గుతుండడంతో చిత్ర పరిశ్రమకు పెద్దగా ప్రయోజనం ఉండదన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. మల్టీప్లెక్స్, ప్రీమియం థియేటర్లలోని టికెట్లపై కూడా జీఎస్టీ భారాన్ని తగ్గించేలా నిర్ణయం తీసుకుని ఉంటే సినీ రంగానికి మరింత ప్రోత్సాహకరంగా ఉండేదని పరిశ్రమ వర్గాలు అంటున్నాయి. ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణల్లో సింగిల్ స్క్రీన్ థియేటర్లు, చిన్న పట్టణాల్లోని హాళ్లకు ప్రయోజనం చేకూర్చేలా రూ.100లోపు ఉన్న సినిమా టికెట్లపై ప్రస్తుతం వసూలు చేస్తున్న 12 శాతం జీఎస్టీని 5 శాతానికి తగ్గించాలని నిర్ణయించింది. రూ.100 కంటే ఎక్కువ ఉంటే మాత్రం 18 శాతం జీఎస్టీ వసూలు కొనసాగుతుంది.దీనిపై ప్రముఖ దర్శకుడు నాగ్ అశ్విన్ కూడా సామాజిక మాధ్యమాల్లో ప్రధాని నరేంద్ర మోదీకి కీలక విజ్ఞప్తి చేశారు. జీఎస్టీ సంస్కరణల్ని స్వాగతించిన ఆయన... 5 శాతం జీఎస్టీ శ్లాబ్‌ని కేవలం రూ.100 లోపు టికెట్లకే కాకుండా, రూ.250 వరకూ పొడిగిస్తే బాగుంటుందని, మన పరిశ్రమ, థియేటర్లు అభివృద్ధి చెందడానికి మధ్య తరగతి ప్రేక్షకుల్ని ఆకర్షించడానికి ఇదెంతో అవసరం అంటూ ఎక్స్‌లో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. చాలా తక్కువ థియేటర్లు మాత్రమే ఇప్పుడు రూ.100 లోపు ధరలతో టికెట్లు విక్రయిస్తున్నాయని అందులో ఆయన పేర్కొన్నారు.

# చర్చల దశలో కొత్త సినిమా



'ఆంధ్ర కింగ్ తాలూకా' తర్వాత కథానాయకుడు రామ్ చేయనున్న సినిమా ఏదన్నది ఇంకా తేలలేదు. అయితే ఇప్పుడీ చిత్ర విషయమై కథా చర్చలు కొనసాగుతున్నట్లు తెలిసింది. కిశోర్ అనే కొత్త దర్శకుడు చెప్పిన కథపై రామ్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. పూర్తి స్క్రిప్ట్ విన్నాక తుది నిర్ణయం వెలువడే అవకాశముంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఇది వచ్చే ఏడాది ఆరంభంలో సెట్స్‌పైకి వెళ్లనుందని.. ఆర్కా మీడియా వర్క్స్ సంస్థ దీన్ని నిర్మించనుందని తెలుస్తోంది.